
# 3. పాప పలుకులు

– ఆవంత్స సోమసుందర్

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



### ప్రశ్నలు

1. చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు?
2. పాప ఏం మాట్లాడుతూ ఉండవచ్చు?
3. చిన్న పిల్లలు వేటిని ఇష్టపడతారు?

### పాఠం ఉద్దేశం

మనసుకు ఉల్లాసం కలిగించే పిల్లల మాటలు, చుక్కలు, ప్రకృతి వీటిని తెలియజేయడమే పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం గేయప్రక్రియకు చెందినది. ఈ గేయం ఆవంత్స సోమసుందర్ రాసిన 'పసిడి రథం' పుస్తకం లోనిది.

## కవి పరిచయం


ఆవంత్స సోమసుందర్ తూర్పు గోదావరి జిల్లా శంఖవరం గ్రామంలో జన్మించాడు. ఈయన ప్రముఖ అభ్యుదయకవి. వజ్రాయుధం, కాహళి, గోదావరి జల ప్రళయం, మేఘరంజని, మిణుగురులు లాంటి అనేక రచనలు చేశాడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- గేయాన్ని పాడేటప్పుడు శ్రద్ధగా వినండి. మీరూ పాడండి. గేయ సారాంశాన్ని వినండి.
- గేయాన్ని చదువండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

పాప  నోటిలో ఎన్నో మాటలు
గలగల లాడాయి...
ఆకాశంలో ఎన్నో చుక్కలు
మిలమిల లాడాయి...
ఏటినీటిలో ఎన్నో చేపలు
తళతళ మన్నాయి...
చెట్టు కొమ్మలో ఎన్నో పిట్టలు
కిలకిల మన్నాయి...
మల్లె తీగలో ఎన్నో పువ్వులు
ఘుమ ఘుమ లాడాయి...
మంచి హృదయములు మంచి గుణాలకు
జలజల మంటాయి...
మంచి మనసులో మంచి తలంపులు
కలకల మంటాయి...



**ఆలోచించండి - చెప్పండి**

1. మంచి గుణాలు అని వేటిని అంటారు?

SCERT TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) ఈ గేయం యొక్క సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. పాఠంలో మిలమిల, తళతళ... వంటి పదాలున్నవి కదా! వాటి కింద గీత గీయండి.**

**ఆ) కింది పదాలను వరుసక్రమంలో జతపరచండి. జతపరచిన వాటిని కలిపి కింద రాయండి.**

| | |
|---|---|
| ఆకాశంలో చుక్కలు | కిలకిలమన్నాయి |
| ఏటినీటిలో చేపలు | గలగలలాడాయి |
| చెట్టుకొమ్మల్లో పిట్టలు | తళతళమన్నాయి |
| పాప నోటిలో మాటలు | మిలమిలలాడాయి |

1) ______________________

2) ______________________

3) ______________________

4) ______________________

**ఇ) కింది గేయాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి..**

ఏనుగు ఏనుగు నల్లన
ఏనుగు కొమ్ములు తెల్లన
ఏనుగు మీద రాముడు
ఎంతో చక్కని దేవుడు!

SCERT TELANGANA

1) గేయంలో దేని గురించి ఉన్నది?

2) ఏనుగు ఏ రంగులో ఉన్నది?

3) ఏనుగు మీద ఎవరు ఉన్నారు?

4) ఏనుగు కొమ్ము ఏ రంగులో ఉన్నది?

5) చక్కని దేవుడు ఎవరు?

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) మీకు ఏ పువ్వంటే ఇష్టం? ఎందుకు?

2) మంచి తలంపులు అంటే ఏమిటి?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి.

1) విద్యార్థులుగా మీరు అలవర్చుకోవాల్సిన మంచి గుణాలు ఏవి? వీటిని ఎందుకు అలవర్చుకోవాలి?

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV సృజనాత్మకత

ఆ) కింది గేయాన్ని పొడిగించండి.

పిట్టలు పిట్టలు పిట్టలు

చిట్టిపొట్టి ______________________________

______________________________

______________________________

## V పదజాలం

ఆ) కింది వాక్యాలు చదువండి. ఒకే అర్థం వచ్చే పదాలను గుర్తించి కింది ఖాళీలలో రాయండి.

1) ఆకాశంలో నక్షత్రాలు మిలమిల మెరుస్తున్నాయి. ఆ చుక్కలను లెక్కించడం ఎవరి తరం కాదు. ఆ తారల మెరుపులు ఎంతో అందంగా ఉన్నాయి.

__________ __________ __________

2) రామయ్య అందరూ మంచిగా ఉండాలనుకొంటాడు. అందరికి మేలు చేస్తాడు. అందరి హితం కోరేవాడు కాబట్టే గొప్పవాడు.

__________ __________ __________



SCERT TELANGANA

3) ఆకాశంలో సూర్యుడు ఉన్నాడు. నింగిలో పక్షులు ఎగురుతున్నాయి. గగనంలో విమానం సాగుతున్నది.

_______________ _______________ _______________

**ఆ) 'మల్లెపూలు ఘుమ ఘుమ లాడాయి' అని తెలుసుకున్నారు కదా! కింది పదాలతో వాక్యాలు రాయండి.**

1) కిలకిల : ______________________________

2) కలకల : ______________________________

3) తళతళ : ______________________________

4) మిలమిల : ______________________________

5) గలగల : ______________________________

## VI భాషను గురించి తెలుసుకుందాం!

**అ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి.**

| | | | |
|---|---|---|---|
| క | ఖ | కలం | - శంఖం |
| గ | ఘ | గంట | - ఘంటం |
| చ | ఛ | చలం | - పింఛం |
| జ | ఝ | జలం | - ఝషం |
| ట | ఠ | కటకం | - కంఠం |
| డ | ఢ | డమరు | - ఢంకా |
| త | థ | తబల | - కథ |
| ద | ధ | దయ | - ధర |
| ప | ఫ | పలక | - ఫలం |
| బ | భ | బండ | - భజన |




SCERT TELANGANA

ఆ) ముందు పేజీలోని పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడాను చెప్పండి.

**"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ"** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం.

ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **"అల్ప ప్రాణాక్షరాలు"** అంటారు.

**"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ "** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **"మహా ప్రాణాక్షరాలు"** అంటారు.

ఇ) 1వ పాఠం, 2వ పాఠం చదువండి. మహా ప్రాణాక్షరాలు ఉన్న పదాలు గుర్తించి, రాయండి.

| 1వ పాఠం | 2వ పాఠం |
|---|---|
| | |
| | |
| | |
| | |

SCERT TELANGANA

## నేనివి చేయగలనా?

1) గేయసారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు

2) అపరిచిత చిన్న గేయాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. ఔను / కాదు

3) ఇష్టమైన వాటి గురించి, అలవర్చుకోవలసిన గుణాల గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు

4) గేయాన్ని పొడిగించగలను. ఔను / కాదు

**సూక్తి**

ప్రకృతి మనకు గాలి, నీరు, ఆహారం,
అందం, ఆనందాన్ని ఇస్తున్నది.
ఆ ప్రకృతిని కాపాడుకోవడం
మన బాధ్యత.